క్లుప్తంగా

నేడు సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

చింతపల్లి : మండల కేంద్రంలో బుధవారం సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత అలివేలు సంజీవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి కాటన్ మిల్ లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల రైతులు సీసీఐ ద్వారా పత్తి విక్రయించాలని కోరారు.

నేడు మెగా వైద్యశిబిరం

చందంపేట : మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాలె నర్సింహారెడ్డి, జాలె తిలక్‌రెడ్డి ఆర్థిక సహకారంతో లకుమారపు గురువయ్య, దొడ్డి శాయన్నల జ్ఞాపకార్థం, లకుమారపు మల్లయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నాగార్జునసాగర్ : నందికొండ పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్థానిక కిరాణం వ్యాపారి మంచుకంటి శ్రీనివాసులు దుస్తులు పంపిణీ చేశారు. కిరాణం వ్యాపారి కుమారుడు వంశీ కృష్ణ మంగళవారం 30మంది పేద విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషు, ఉపాధ్యాయులు రాజబాబు, విమల, లాలు, అంజయ్య, శ్రీనివాసరెడ్డి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

కొండమల్లేపల్లి : ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. క్వింటాల్ పత్తికి రూ.7,521 మద్దతు ధర ఇస్తుండగా మండలంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రారంభం

మిర్యాలగూడ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మంగళవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యడవెల్లి దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.శిరీష, ఉపాధ్యాయులు కోటయ్య, పోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, టి.శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ పాల్గొన్నారు.

దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

వేములపల్లి : దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాదినేని శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాది కాలంలో దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బంటు సైదులు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్, నాయకులు మహేష్, మహేష్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం



మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్, కౌన్సిలర్లు



కొండమల్లేపల్లి : అబ్దుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న అబ్దుల్ కలాం స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను తన ప్రసంగాలతో ప్రభావితం చేసిన మహా మేధావి అబ్దుల్ కలాం అని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్, అమృతం దుర్గసత్యం, పత్తిపాటి సంజాతనవాబు, సత్యవేణి శ్రీనివాస్, స్వర్ణవజ్రం, సాదేఖాఖాదర్, మల్గం రమేష్, సలీం, బంటు రమేష్, సుజాత, శ్రవంతి శ్రీనివాస్‌రావు, నాయకులు చిలుకూరి శ్యాం, ఉబ్బపల్లి మధుసూధన్‌రావు, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : భారత మాజీ ప్రధాని దివంగత అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని కొత్తబావి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాధారణ వ్యక్తి నుంచి భారత రాష్ట్రపతిగా, మిస్సైల్ మ్యాన్‌గా అబ్దుల్ కలాం ఎదిగారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడి టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలదే ప్రధాన భూమిక

- మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి వార్డులో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఆ కమిటీలదే ప్రధాన భూమిక అని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో 48 వార్డుల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలో మున్సిపల్ కౌన్సిలర్, ప్రత్యేక అధికారి చైర్మన్‌గా వార్డు ఆఫీసర్ కన్వీనర్‌గా, ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ సామాజిక వర్గానికి చెందిన ఒక్కొక్కరు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, కౌన్సిలర్లు నాగలక్ష్మిభార్గవ్, సంజాతనవాబు, రమేష్, రమేష్, సుజాత, చైతన్య, సలీం, దుర్గాసత్యం, శ్రవంతి, మున్సిపల్ డీఈ వెంకన్న, టీపీఓ సోమయ్య, టీఎంసీ బక్కయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

హాజరుకాని కాంగ్రెస్ కౌన్సిలర్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ఏర్పాటుకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే అత్యవసర సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. ఈ సమావేశానికి ఇటీవల బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మాత్రమే ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి సంబంధించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో పాటు ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు దూరంగా ఉన్నారనే చర్చ సాగుతుంది.

నేడు మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారం

హాలియా : హాలియా, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా తిరుమలగిరి (సాగర్) మండలం బోయగూడెం గ్రామానికి చెందిన కలసాని చంద్రశేఖర్, అదే విధంగా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండలం పార్వతీపురం గ్రామానికి చెందిన అంకతి సత్యనారాయణ(సత్యం), వైస్ చైర్మన్‌గా త్రిపురారం మండలం దుగ్గెపల్లి గ్రామానికి చెందిన బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు డైరెక్టర్లు, మార్కెటింగ్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. నిడమనూరు మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు, హాలియా పట్టణంలోని లక్ష్మి నర్సింహ గార్డెన్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ట్రాన్స్‌కో డీఈ బాధ్యతల స్వీకరణ



డీఈకి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ ట్రాన్స్‌కో డీఈగా టీఎస్. సుధీర్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కొన్ని నెలలుగా శ్రీనివాస్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహించారు. నల్లగొండ విద్యుత్ కార్యాలయంలో కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్‌లో డీఈగా విధులు నిర్వహిస్తున్న సుధీర్‌కుమార్‌ను బదిలీల్లో భాగంగా మిర్యాలగూడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని, మీటర్ రీడింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి ఉచిత విద్యుత్ పథకాన్ని సమర్థంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన డీఈని విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు వ్యాపారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ

వేములపల్లి (మాడుగులపల్లి) : మండలంలోని చెరుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరతోపాటు క్వింటాకు రూ.500 బోనస్ పొందాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, ఎరుకల వెంకన్న, హరికృష్ణ, నాగరాజు, వెంకట్‌రెడ్డి, సైదులు, రైతులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) 67వ వార్షికోత్సవ కరపత్రాలను మండలంలోని తక్కెళ్ల పాడు గ్రామంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతరాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, నాగయ్య, సోమయ్య, సోమయ్య, శ్రీనివాస్, అంతయ్య, భాస్కర్ ఉన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

పెద్దవూర: మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన పెద్దవూర ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కోతాటి అర్జున్ తల్లి కోతాటి ముత్తమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. నల్లగొండ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి మంగళవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

‘ఫీజు’ బకాయిలు విడుదల చేయాలని ఆందోళన



కొండమల్లేపల్లి : నిరసన తెలుపుతున్న ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి డిగ్రీ కళాశాల అధ్యాపకులు తరగతులు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యా వ్యతిరేఖ విధానాల వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుంటోజు ఆంజనేయులు ఏఓ ఎర్రమద గోవర్ధన్‌రెడ్డి, దీపక్, అర్జున్, చిన్న, శివ, శాంతిరాజ్, నాగయ్య, నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి

దేవరకొండ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. బకాయిల కారణంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్ పాటిస్తున్నాయని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. .ఈ సమావేశంలో ఎనిమల్ల సాయి, అరవింద్, అరుణ్, శశి, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నాగార్జునసాగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితీ జానకిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాసరి వెంకన్న డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం నాగార్జునసాగర్‌లో ఉద్యమకారుల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించి వారి న్యాయ బద్ధమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతీసుకోవాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్ల గొండ జిల్లా కోఆర్డినేటర్ అప్పలనాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి లవిశెట్టి రవి,జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ : ఇందిరమ్మ గృహ కమిటీలను అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ గృహ కమిటీలను అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పథకాలను పంపిణీ చేయాలన్నారు. ఇప్పటివరకు వేసిన కమిటీలు ఏకపక్షంగా ఉన్నాయని, గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అఖిలపక్షం ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి పేదలకు న్యాయం చేయాలన్నారు. లేనట్లయితే పేదలను సమీకరించి మండల కేంద్రంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

త్రిపురారం : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి ఆరోపించారు. మంగళవారం మండలంలోని కంపాసాగర్‌లో ఆ పార్టీ 18వ శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సీపీఎం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దైద శ్రీను, కొప్పు సోమయ్య, దుబ్బ రామచంద్రయ్య, వల్లపు వెంకన్న, చంద్ర శేఖర్, అల్లంపల్లి మంగమ్మ, కందిమళ్ల వీరారెడ్డి, వల్లపు సోమయ్య, చంద్రకళ, మేదరి వెంకులు, సైదులు, అవిరెండ్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ బాలరాజురెడ్డి

కొండమల్లేపల్లి : మిషన్ భగీరథ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణను గ్రామ మంచినీటి సహాయకులు సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి ఎంపీడీఓ బాలరాజురెడ్డి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అంతర్గత మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో మంచినీటి సరఫరాలో పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్ల రిపేర్, చేతి పంపుల రిపేరు, నీటి నాణ్యత తదితరఅంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ కేతావత్ నగేష్, ఏఈఈ.మల్యాద్రి, ఏఈలు కె.లింగం, జె.శ్రీలేఖ, కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి



మిర్యాలగూడ టౌన్: నందిపాడులో టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారులు

మిర్యాలగూడ టౌన్ : పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పని సరిగా వేయించాలని మిర్యాలగూడ పట్టణ పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్‌రావు, మండల పశు సంవర్ధకశాఖ వైద్యాధికారిని దుర్గ రమాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని నందిపాడు, తడకమళ్ల, తుంగపాడు గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మిర్యాలగూడ మండలంలో 3 నెలలు పైబడిన 450 దూడలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వీఏ ఆసీమ్, డాక్టర్‌లు రమాదేవి, జ్ఞానేశ్వర ప్రసాద్, నారాయణలతో పాటు సుభానా, శ్రీకాంత్, వాల్యా, విజయ, ప్రవీణ్, నాగమ్మ, శ్రీను, వెంకట్, అశోక్, నజీర్, జానీపాష, కృష్ణ, నర్సయ్య, పాల్గొన్నారు.

త్రిపురారం : పశువులకు వచ్చే వ్యాధులను రైతులు సకాలంలో గుర్తించి వైద్యం చేయించాలని, లేకపోవతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని త్రిపురారం పశువైద్యాధికారి డాక్టర నాగేందర్ అన్నారు. మంగళవారం పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 78 గేదెలు, 2 ఆవులకు టీకాలకు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్, కృష్ణ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.